


# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 28 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 9 ఫిబ్రవరి 2026 • పేజీలు : 8 • వెల 2/-

## ఢిల్లీలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం



**(చట్టం న్యూస్) :**ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేఖా గుప్తా, రవాణా శాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ కొత్త ఎలక్ట్రిక్ బస్సులను


మిగతా 2వ పేజీలో..

## కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం



**(చట్టం న్యూస్) :** కులం అనేది పుట్టుకతో వచ్చే అంశమే తప్ప, మన ఇష్టంతో ఎంచుకునే విషయం కాదని జనసేన నేత నాగబాబు స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో ఉన్న కులాలు, చిన్న సంఖ్యలో ఉన్న కులాలను ప్రోత్సహిస్తే అభివృద్ధి ఆటోమేటిక్‌గా జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకే, పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు.ఇందుకు ఉదాహరణగా, 40 శాతం కాపు జనాభా ఉన్న అనకాపల్లి స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన కొనతాల రామకృష్ణకు కేటాయించామని, ఈ ఆలోచనే మిమ్మల్ని ముంచింది అక్కడ కాపులు, గౌరలు కలిసి పనిచేసి ఆ సీటును గెలిపించుకున్నారని గుర్తుచేశారు. అలాగే, విశాఖ సౌత్‌లో బీసీ యాదవ వర్గానికి చెందిన వంశీకృష్ణ యాదవ్‌కు టికెట్ ఇవ్వగా, రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల శాతంతో గెలిచారని, ఇది తమ సిద్ధాంత నిబద్ధతకు నిదర్శనమని నాగబాబు స్పష్టం చేశారు. తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ కాపు కులాన్ని కించపరిచే అంబటి రాంబాబు వంటి వారిని, వంగవీటి రంగా గారి ఫొటో పక్కన పెట్టి కాపు కుల ఐకాన్‌గా చూపాలని చూశారు. మీ ఈ ఆలోచనే మిమ్మల్ని ముంచింది" అని దుయ్యబట్టారు.

## శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం



**(చట్టం న్యూస్) :**నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉన్న ప్రసిద్ధ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఆలయ అధికారులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం రాత్రి ధ్వజపటావిష్కరణ కార్యక్రమంతో ఉత్సవాలకు శుభారంభం పలికారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు.

### ప్రత్యేక దర్శనాలు -- ఆధ్యాత్మిక అనుభూతి

బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు స్వామి, అమ్మవార్ల ప్రత్యేక అలంకార దర్శనం కల్పిస్తున్నారు. జ్యోతిర్ముడి శివదీక్షలో ఉన్న భక్తులకు మల్లన్న స్పర్శ దర్శనం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ దర్శనాల ద్వారా భక్తులు ఆధ్యాత్మిక ప్రశాంతతను అనుభవిస్తున్నారు. శివభక్తులు రాత్రింబవళ్లు ఆలయంలోనే ఉండి పూజల్లో పాల్గొంటున్నారు. మహాశివరాత్రి రోజు ఆలయం పరిసరాలు భక్తిశ్రద్ధలతో

మిగతా 2వ పేజీలో..

# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం



**(చట్టం న్యూస్) :**
దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్ధానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని

మిగతా 2వ పేజీలో..

## రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు వద్దు



**(చట్టం న్యూస్) :**ఒకప్పుడు దేశంలో రాజకీయాలు సిద్ధాంతాలు, విధానాలు, ప్రజాసేవ చుట్టూ సాగేవని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రాజకీయ చర్చలు వ్యక్తిగత దూషణల వైపు మళ్లుతున్నాయనే అంశంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థుల ఆలోచనలపై విమర్శలు చేయాల్సిన బదులు, వారి వ్యక్తిగత జీవితం, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం సరికాదన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో స్థాయి తగ్గిపోతున్న తీరు ఆలోచన కలిగించేదని వ్యాఖ్యానించారు.

### ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన ధోరణి

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ నేతల మధ్య మాటల తూటాలు తీవ్ర స్థాయికి చేరుతున్నాయని వెంకయ్య నాయుడు అన్నారు. కుటుంబ సభ్యులను కించపరచే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పుగా

మిగతా 2వ పేజీలో..

## ఒకే వేదికపై జగన్, సూర్య, కార్తీ



**(చట్టం న్యూస్) :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, చెన్నై పర్యటనలో కోలీవుడ్ స్టార్ హీరోలు సూర్య, కార్తీలను కలిశారు.. చెన్నైలో జరిగిన తన సోదరుడు వైఎస్ సునీల్ రెడ్డి కుమారుడు సాహిల్ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి జగన్ హాజరయ్యారు. ఈ వేడుకలో సూర్య, కార్తీ కూడా పాల్గొనడంతో వారి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ఆత్మీయంగా పలకరించారు ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో రావడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వివాహ వేడుకలో జగన్

మిగతా 2వ పేజీలో..

## టెన్త్ పరీక్షల తేదీల్లో స్వల్ప మార్పు



**(చట్టం న్యూస్) :**ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ పదో తరగతి పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్‌లో చిన్న మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పు చేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది.

### మారిన ఇంగ్లీష్ పరీక్ష తేదీ:

తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, మార్చి 20వ తేదీన ఇంగ్లీష్ పరీక్ష జరగాల్సి ఉంది. అయితే రంజాన్ సందర్భంగా, ఆ పరీక్షను ఒక రోజు

మిగతా 2వ పేజీలో..

## బంగ్లాదేశ్‌లో హిందూ నేత జైల్లో మృతి




**(చట్టం న్యూస్) :**బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై వివక్ష ఆరోపణలు కొనసాగుతున్న నేపథ్యంలో మరో హిందూ రాజకీయ నేత మరణం చర్చనీయాంశంగా మారింది. అవామీ లీగ్‌కు చెందిన మాజీ నాయకుడు రమేషన్ చంద్రసేన్ (86) జైల్లోనే మరణించినట్లు సమాచారం. విద్యావేత్తగా గుర్తింపు పొందిన ఆయన గతంలో ఎంపీగా, మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు.

గత 18 నెలలుగా జైల్లో ఉండటంతో ఆయన ఆరోగ్యం క్షీణించింది. పలుమార్లు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించినా

మిగతా 2వ పేజీలో..

## భవిష్యత్తులో నోట్లు చెల్లవు..

### వాంగా షాకింగ్ జోస్యం



**(చట్టం న్యూస్) :**బాబా వాంగా అంచనా ప్రకారం, రాబోయే రోజుల్లో కాగితపు కరెన్సీ పూర్తిగా తన ఉనికిని కోల్పోనుంది. ప్రజలు నగదును వాడటం మానేసి, ప్రపంచం మొత్తం డిజిటల్ లావాదేవీల వైపు మళ్లుతుందని ఆమె అంచనా వేశారు. ప్రస్తుతం మనం వాడుతున్న నోట్లు, నాణేలు భవిష్యత్తులో కేవలం జ్ఞాపకాలుగా మిగిలిపోయే అవకాశం ఉందని ఈ జోస్యం సారాంశం. సాంకేతిక విప్లవం కారణంగా నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు ప్రపంచం వేగంగా అడుగులు వేయడం దీనికి నిదర్శనంగా కనిపిస్తోంది.

### మారుతున్న భౌగోళిక రాజకీయాలు - ఆర్థిక అనిశ్చితి

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ద్రవ్యోల్బణం, యుద్ధ మేఘాలు మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సంప్రదాయ కరెన్సీ కంటే డిజిటల్ ఆస్తులకు ఆదరణ పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడం, ఆర్థిక ఆంక్షలు వంటి కారణాల వల్ల కూడా కొత్త తరహా ఆర్థిక లావాదేవీల అవసరం ఏర్పడుతోంది. బాబా వాంగా చెప్పినట్లుగానే ఆర్థిక అనిశ్చితి పెరగడం ఇప్పుడు

మిగతా 2వ పేజీలో..

# స్కంద ఇంటర్నేషనల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం

- చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలతో మిన్నంటిన సంబరాలు.
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైర్మన్ అశోక్ రెడ్డి, డైరెక్టర్లు.
- చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి భరతనాట్యం నృత్యాలు అలరించాయి.




**మేడిపల్లి,08 ఫిబ్రవరి (చట్టం) :** స్థానిక స్కంద ఇంటర్నేషనల్ స్కూల్ తన మొదటి వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ అశోక్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తక్కువ కాలంలోనే స్కంద ఇంటర్నేషనల్ స్కూల్ నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించడం అభినందనీయమని కొనియాడారు.

చిన్నారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యం, నాటకాలు సంగీత విభాగాలు ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కూచిపూడి భరతనాట్యం దేశభక్తి ఇతివృత్తాలతో చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, కళల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

విద్యా సంవత్సరం (2025-26) లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఏడాదిలోనే తల్లిదండ్రుల నుండి మాకు అద్భుతమైన స్పందన లభించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, చంద్రశేఖర్, లోకేష్ రెడ్డి, భూమేష్ యాదవ్, రాజు రెడ్డి, రాజకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ సంగీతారెడ్డి, ప్రిన్సిపల్ అనిత, వైస్ ప్రిన్సిపల్ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమవుతుంది

### ఇల్లందు 11 12 13 వార్డులలో మల్లి బాబు యాదవ్ వినూత్న ప్రచారం

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 08 :** పల్లెల అభివృద్ధితోపాటు పట్టణ ప్రగతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యమవుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భూ అక్రమ దందాలు, పేదల ఇండ్లు తొలగించడం, సింగరేణి బొగ్గును అక్రమ మార్గాల్లో తరలించడం తప్ప ఇల్లందు మున్సిపాలిటీకి ఒరిగింది ఏమీ లేదని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి అన్నారు.

ఇల్లందు మున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన దగ్గర నుండి రాజకీయ పక్షాలు వినూత్న ప్రచారాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లిబాబు యాదవ్ కుమ్మరి వాళ్ళ ఇళ్ళల్లో సారెలు పట్టి కుం డలు చేయడం, కట్టలు కొట్టే వారి దగ్గర గొడ్డలితో కట్టెలు కొట్టడం లాంటి కార్యక్రమాల ద్వారా ఓటర్లను ఆకర్షిస్తూ ముమ్మరంగా






ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఉండేదని, ఎప్పుడైతే కార్పొరేట్ పార్టీలు పరిపాలన చేస్తున్నాయో కులవృత్తులు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని, సరైన జీవనోపాధి లేక పెద్దపెద్ద బడా కంపెనీల దగ్గర పనిచేయాల్సిన దుస్థితికి వచ్చిందని, గతంలో తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ కూడా బిజెపి లాంటి పార్టీలకు వత్తాసు పలికి ప్రభుత్వ ఖజానాన్ని నిలువు దోపిడీ చేసిందని, మళ్లీ వాళ్ళ మాయ లో పడి మోసపోవద్దని, ఈ విషయాన్ని కమ్యూనిస్టు సోదరులు కూడా దృష్టిలో పెట్టుకుని అభివృద్ధికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అభ్యర్థి వెంకటలక్ష్మి, 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ధనియా కుల హనుమంతరావు, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్దిని హరిబాబు, గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్, కె. మధు, కోపెల్ల రవి, గంగరాజు, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, మద్ది జంపయ్య, వెంకన్న మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

-లి---------

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది.





- పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం.

**పెగడపల్లి ఫిబ్రవరి 08 (చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్, పిలుపు మేరకు. ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చుక్క సంధ్యారాణి -భీమ్ రాజు, గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించిన పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థితోపాటు ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి గారి సర్కార్ ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గడిచిన రెండు సంవత్సరాలలో రేషన్ కార్డు మంజూరు చేసి దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అదేవిధంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అట్టి ఇండ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా లబ్ధిదారు అకౌంట్ లో డబ్బులు వేస్తున్నామని అదేవిధంగా గృహ జ్యోతి ద్వారా నిరుపేద కుటుంబీకులు అందరికీ 200 లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పంపిణీ చేస్తున్నామని అలాగే యువకులకు 65 వేల ఉద్యోగాలు కల్పించామని మహిళలందరికీ ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామని వివరిస్తూ చేతి గుర్తు మీద ఓటు అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను కోరారు. కార్యక్రమం లో పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్,లింగంపల్లి మహేష్, సర్పంచులు బలరాం రెడ్డి,ఇస్లావత్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, ఉపసర్పంచులు కుంచె రాజేందర్, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి,పవన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,కుంటాల విష్ణు,బాబు, పలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ద్వారానే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుంది



- పెగడపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు
- 9 వార్డ్ అభ్యర్థి జట్టి విజయలక్ష్మి- రాజన్న విజయానికి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ మండల నాయకులు.

**పెగడపల్లి, ఫిబ్రవరి 08( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు ధర్మపురి మున్సిపాలిటీ 9 వార్డ్ కౌన్సిలర్ కు మద్దతుగా కొప్పుల ఈశ్వర్ గారి ఆదేశానుసారం 9వ వార్డు అభ్యర్థి జట్టి విజయలక్ష్మి రాజన్న గారికి విజయం కొరకు పెగడపల్లి మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు అందరూ కేసీఆర్,నాయకత్వం కొప్పుల ఈశ్వర్ నాయకత్వం వర్ధిల్లాలని జేజేలు కొడుతూ ప్రచారంలో ప్రతి ఇంటింటికి తిరిగారు. ఈ కార్యక్రమంలో ఇరువురాల ఆనందం,నా రాజిరెడ్డి,విజయ్ యాదవ్,సంజీవరెడ్డి, జిట్టావేణి శ్రీనివాస్,ధర్మపురి వాసులు అనేక మంది ప్రచారం పాల్గొన్నారు.



# ఒకే వేదికపై జగన్, సూర్య, కార్తీ

మొదటి పేజి తరువాయి..

ఎంతో ఆత్మీయంగా సూర్య, కార్తీలతో ముచ్చటించారు. వారందరూ కలిసి నవ్వుతూ మాట్లాడుకుంటున్న వీడియోలు, ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం

నిండిపోతాయి.

**పాదయాత్రలు -- రవాణా ఏర్పాట్లు**

నల్లమల అడవుల గుండా పాదయాత్రగా వచ్చే భక్తులు ఈసారి 10 లక్షలకు పైగా ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఏపీ, తెలంగాణ, కర్ణాటక ఆర్టీసీ సంస్థలు కలిపి 3,140 బస్సులను నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక మార్గాలను కూడా ఏర్పాటు చేశారు. భద్రత, వైద్య సేవల కోసం ప్రత్యేక బృందాలను నియమించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# దిల్లీలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం

మొదటి పేజి తరువాయి..

అలాగే ఢిల్లీ--పానిపట్ మధ్య కొత్త బస్ సర్వీసులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీడబ్ల్యూడీ మంత్రి పర్వేష్ వర్మ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పాల్గొని ప్రభుత్వ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ సేవలను ప్రారంభించినట్లు నేతలు తెలిపారు. నగర రవాణా వ్యవస్థను పర్యావరణ హితంగా మార్చేందుకు ఎలక్ట్రిక్ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

# రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు వద్దు

మొదటి పేజి తరువాయి..

మారుతున్నాయని హెచ్చరించారు. ప్రజలు రాజకీయ నాయకుల నుంచి ఆశించే బాధ్యతాయుత ప్రవర్తన ఇలాంటివి కావని చెప్పారు. వ్యక్తిగత దూషణలు ప్రజల్లో రాజకీయాలపై నమ్మకాన్ని దెబ్బతీస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థే బలహీనపడే ప్రమాదం ఉందన్నారు.

**నాయకులు చూపాల్సిన బాధ్యత**

ప్రతి నాయకుడు తన హోదా, బాధ్యతను గుర్తుంచుకుని మాట్లాడాలని వెంకయ్య నాయుడు సూచించారు. విధానపరమైన విమర్శలతోనే రాజకీయ పోరాటం జరగాలని ఆయన స్పష్టం చేశారు. బూతులు మాట్లాడే వారిని ప్రోత్సహించకుండా, సంస్కారవంతమైన రాజకీయ సంభాషణకు నేతలు మార్గనిర్దేశం చేయాలన్నారు. అలా చేస్తేనే ప్రజాస్వామ్యానికి బలం చేకూరుతుందని చెప్పారు. రాజకీయాల్లో విలువలు తిరిగి నిలబడాలంటే నాయకులే ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు.

# భవిష్యత్తులో నోట్లు చెల్లవు..

మొదటి పేజి తరువాయి..

ఈ జోస్యంపై చర్చకు దారితీస్తోంది. డిజిటల్ కరెన్సీల యుగం ప్రారంభం ప్రభుత్వాలు కూడా ఇప్పుడు డిజిటల్ కరెన్సీల వైపు మొగ్గు చూపుతున్నాయి. ముఖ్యంగా సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ వంటి విధానాలు అమల్లోకి రావడం బాబా వాంగా జోస్యానికి బలం చేకూరుస్తోంది. ఇప్పటికే క్రిప్టో కరెన్సీలు, యూపీఐ పేమెంట్స్ మరియు డిజిటల్ వాలెట్ల వాడకం గణనీయంగా పెరిగింది. భౌతిక కరెన్సీ అవసరం లేని రోజులు దగ్గరలోనే ఉన్నాయని, సాంకేతికతతో కూడిన ఆర్థిక వ్యవస్థే భవిష్యత్తును శాసిస్తుందని ఈ తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.

# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

మొదటి పేజి తరువాయి..

దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీపే ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# టెన్త్ పరీక్షల తేదీల్లో స్వల్ప మార్పు

మొదటి పేజి తరువాయి..

ముందుకు జరిపి మార్చి 21న (శనివారం) నిర్వహించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

**పరీక్షల వివరాలు:**

మొత్తం పరీక్షల కాలం: మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు.

ఇతర పరీక్షలు: ఇంగ్లీష్ మినహా మిగిలిన అన్ని సబ్జెక్టుల పరీక్షలు గతంలో ప్రకటించిన పాత టైమ్ టేబుల్ ప్రకారమే యథావిధిగా జరుగుతాయి.

బోర్డు ప్రకటన: విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ మార్పును గమనించి సహకరించాలని ఎస్ఎస్‌సీ బోర్డు కోరింది.

# బంగ్లాదేశ్‌లో హిందూ నేత జైల్లో మృతి

మొదటి పేజి తరువాయి..

అనుమతి లభించలేదు. చివరకు ఆరోగ్యం విషమించి జైల్లోనే ప్రాణాలు కోల్పోయారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ విడుదల చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రసేన్‌పై దాడి జరిగిన ఘటనలో బాధితుడైనప్పటికీ ఆయనే అరెస్టయ్యారని ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఒక కేసు తర్వాత మరో కేసు నమోదు చేస్తూ ఆయనను విడుదల కాకుండా ఉంచారని సమాచారం. ఇదే సమయంలో ఇటీవల మరో అవామీ లీగ్ హిందూ నేత ప్రళయ చాకీ కూడా పోలీస్ కస్టడీలో మృతి చెందిన ఘటన వివాదాస్పదమైంది.

# ఆశీర్వదించండి అభివృద్ధికై పాటుపడుత

- ప్రతి పథకాన్ని ప్రతి ఇంటికి చేరుస్తా
- 12వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి
- వార్డు ప్రజలు మమ్ములను ఆదరించి ఆశీర్వదించండి..గెలుపు దశలో ముందంజ.




**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 8, చట్టం న్యూస్, :** మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికలలో 12 వార్డులో బరిలోకి దిగిన గంట్ల గౌతమ్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నను,నన్ను ఆశీర్వదించి మున్సిపాలిటీ కౌన్సిలర్ గా గెలిపించి సేవ చేసే భాగ్యాన్ని కల్పించమని ప్రజలకు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు,వార్డ్ ప్రజలు ఎయిర్ కండిషనర్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తారని వార్డు ప్రజలకు గెలుపు దశలో ముందంజులో ఉన్నామని వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తమ్మనబోయిన ఉమేష్, వంగవీటి భారత్,వెర్మారెడ్డి ప్రవీణ్ రెడ్డి,గుండగని నరేష్ గౌడ్,కాసారపు రమేష్,గంధసిరి రఘు,గంధసిరి లింగమూర్తి,ఉప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక కళా వైభవాన్ని చాటిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ "విహారి" (పాఠశాల వార్షికోత్సవ వేడుకలు)




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 8,( చట్టం బ్యూరో) :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిని అమలుపరిచే విధంగా ప్రోత్సాహం అందించాలని ప్రముఖ నేపథ్య గాయని అదితీ భవరాజు గారు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారితో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో "విహారి" పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించి వేడుకలను అట్టహాసంగా విద్యార్థుల కేరింతల మధ్య ప్రారంభించారు.

లిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను క్రమంగా మరియు ఏకాగ్రతతో సాధన చేసి పట్టు సాధించి వివిధ పోటీ పరీక్షలలో నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేయాలని తద్వారా తల్లిదండ్రులు ఏర్పరచుకున్న లక్ష్యాలను నెరవేర్చడమే కాకుండా సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని వారు చెప్పారు.

నేడు మన భారతదేశం అభివృద్ధి వైపు శరవేగంగా పయనించడమే కాకుండా ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. ప్రత్యేకంగా యువకులకు చాలా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అందుకుగాను యువత చదువు పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధమై విజయాలను నమోదు చేయాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అవలంబిస్తున్న విద్యా విధానాలు చాలా ప్రశంసనీయమని మరియు ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ స్థానాలలో స్థిరపరిచారని కొనియాడుతూ నరేందర్ రెడ్డి యొక్క కృషి తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దోహదపడుతుందని ప్రశంసించారు.

విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని మరియు ఒత్తిడి నుండి ఉపశమనం పొందాలని సూచిస్తూ విద్యార్థులు బాధ్యతయుతంగా మెదలాలని నైతిక విలువల పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా అమలుపరచాలని తద్వారా వారికి సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు వస్తుందని చెప్పారు.

చదువుతో పాటు నైతిక విలువలు పాటించిన వారికి ఎన్నో అవకాశాలు ఉంటాయని తద్వారా వారు జీవితంలో సైతం స్థిరపడవచ్చని చెప్పారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సాహం అందించడమే కాకుండా ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని మరియు యజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ముందంజలో ఉండాలని సూచించారు

వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు

వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు ఆలోచింపచేసాయి ప్రధానంగా "అల్ఫోర్స్ విద్యాసంస్థల విజయ ప్రస్థానాన్ని" నృత్య రూపంలో ప్రదర్శించిన తీరు అత్యంతం ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఉద్యోగుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 08 :** ఖమ్మం నగరంలోని భవనంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఎన్జీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గుంటుపల్లి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీవో స్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. మున్సిపల్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఫోరం పని చేస్తుందని, ప్రభుత్వం నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.






మున్సిపల్ ఉద్యోగులు విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి. పరిష్కరించుకోవడానికి ఈ ఫోరం ఒక వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో స్ జిల్లా జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు సుధాకర్ కార్యదర్శి శ్రీనివాసరావు మున్సిపల్ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ ఫోరం జిల్లా కార్యవర్గం వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు రాంచందర్, నాగరాజు, రవీందర్, శ్రీను, ప్రేమ్ రెడ్డి, అనురాధ, సుజిత, కవిత, రజని, వసంత, ప్రత్యుష, అర్చన మరియు ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 08 :** ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినది మొదలు ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదేవిధంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాలని తెలియజేశారు. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ పథకాల అమలును గురించి వివరించడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని కోరారు. నిరుపేదలకు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు తదితర అభివృద్ధి పనులు సాధిస్తున్న పురోగతిని ప్రజలలోకి విరివిగా వివరించాలని తద్వారా మున్సిపాలిటీల లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను ఎన్నుకోవాలని అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పీసీసీ స్క్రీనింగ్ కమిటీ ప్రజాబలం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసిందని అన్నారు. ప్రస్తుతం ఆయనకు రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రి వర్యుల ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుపుతున్నారని, క్షేత్ర స్థాయిలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే సేవ చేయాలనే తపన ఉన్న నాయకులన్నీ ఎన్నుకోవాలని సూచించారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు జరిగేలా అధికారులకు సహకరిస్తూ మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా కాంగ్రెస్ శ్రేణులు అందరు కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా కృషి సల్పాలని ,అభ్యర్థుల విజయానికి పాటు పడాలని అన్నారు. పార్టీ లైన్ దాటవద్దని చింపాటి పొరపొచ్చాలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకుందామని అందరం కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని అన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కొలుసు పార్థ సారధి

- ఏలూరు జిల్లా ఫిబ్రవరి 8 చట్టం న్యూస్
- ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించాము.
- రహదారులు నిర్మాణంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు.
- రూ 40కోట్లతో నియోజకవర్గములో ఆగిరిపల్లి మండలంలోని పలు గ్రామాల అనుసంధానం చేస్తూ 45 కిలోమీటర్లు బి, టి, రోడ్లు శరవేగంగా పనులు.

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి ...



నూజివీడు పట్టణంతో అనుసంధానం చేస్తూ నియోజకవర్గములోని అన్ని మండలాల్లో బి, టి, సి, సి, రోడ్లు ఇప్పటికే మునుపెన్నడూ లేని విధంగా రహదారులు నిర్మించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి. మరో అడుగు ముందుకేసి అభివృద్ధిలో రారాజుగా నిలిచారు. ఆగిరిపల్లి మండలంలో సుమారు. రూ. 40కోట్లతో 45 కిలో మీటర్లు బి, టి, రోడ్లు నిర్మించడానికి కంకణం కట్టారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యి శరవేగంగా పనులు చేపడుతున్నారు. అడవి నెక్కలం నుండి ఆగిరిపల్లి వరకు. ఆగిరిపల్లి నుండి రావిచర్ల అడ్డరోడ్డు వరకు. ఆగిరిపల్లి నుండి చొప్పరమెట్ల, ఈదురగూడెం వరకు. వట్టిగుడిపాడు రామన్నగూడెం మీదగా నూజివీడు రాజీవ్ సర్కిల్ వరకూ రహదారుల పనులు ప్రారంభించి శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసి నూజివీడు అభివృద్ధి కి ఇటు నూజివీడు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తున్న మంత్రివర్యులకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుండి నియోజకవర్గము అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజక వర్గాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కిస్తున్న మంత్రికి నియోజకవర్గ, ఆగిరిపల్లి మండల గ్రామాల ప్రజలు తమ కృతజ్ఞతలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు ఎన్నో ఏళ్లుగా ఒక్క తట్ట మట్టికూడా వేయని రహదారులు కూడా ఇప్పుడు కోట్లు వెచ్చించి చక్కటి రోడ్లు నిర్మిస్తూ మా కష్టాలు గట్టు ఎక్కించి,మా చిరకాల కళ నెరవేరుస్తున్న మంత్రివర్యులు పట్ల ప్రజలు ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి శాసన సభ్యులు ఉండడం మా అదృష్టం అని చిరకాలం మీరే మాకు శాసన సభ్యులుగా వుండాలని కోరుకుంటున్న నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి శాస్వత చిరునామ మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి.

# ఓణీల ఫంక్షన్కు హాజరైన సర్పంచ్.

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 08 :** ఆదివారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఉప్పునూతల రాము, లక్ష్మి దంపతుల కుమారుడు కుమార్తె వేణుగోపాల్ కావేరీలు పంచ కట్టు ఓని లా పక్షులకు హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు





# హెల్మెట్ అంటే భద్రత కాదు బాధ్యత



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం జనవరి 8చట్టం న్యూస్ :** రహదారి భద్రత హెల్మెట్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలు గురించి ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ గారు వారి యొక్క సిబ్బంది తో కలిసి అవగాహన నిర్వహించినారు.

నూజివీడు డిఎస్పి శ్రీ కె వి వి ఎన్ వి ప్రసాద్ గారి యొక్క ఆదేశాలపై నూజివీడు రూరల్ సిఐ కె. రామకృష్ణ గారి యొక్క ఆధ్వర్యములో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ గారు వడ్లమాను గ్రామ పరిధిలో విస్తృతమైన 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి నిబంధనలు, అవగాహన కల్పించారు. 100,000/- రూపాయలు పెట్టీ మోటార్ సైకిల్ కొంటారు కానీ 1000 రూపాయలు పెట్టీ హెల్మెట్ కొనుగోలు చేస్తే అది ప్రాణానికి రక్షణ కవచం ల పని చేస్తుంది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం అనేది కేవలం చట్టం కోసం కాదు, అది వారి ప్రాణ రక్షణ కోసమని ఎస్ఐ గారు నొక్కి చెప్పారు.

హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు

తల గాయాల నుండి రక్షణ రహదారి ప్రమాదాల్లో సంభవించే మరణాలలో 80% పైగా తలకు తగిలే తీవ్రమైన గాయాల వల్లే జరుగుతాయి.

నాణ్యమైన హెల్మెట్ ఈ ప్రభావాన్ని తగ్గిస్తుంది.

మెదడుకు రక్షణ ప్రమాదం జరిగినప్పుడు మెదడుకు షాక్ తగల కుండా హెల్మెట్ ఒక కుషన్ లా పనిచేస్తుంది.

ప్రయాణం లో గాలి, ధూళి, పురుగులు కళ్లలో పడకుండా కాపాడటం ద్వారా వాహనంపై నియంత్రణ కోల్పోకుండా చూస్తుంది. ప్రమాదం వల్ల కలిగే భారీ వైద్య ఖర్చులు మరియు కుటుంబ యజమానిని కోల్పోవడం వల్ల వచ్చే ఆర్థిక ఇబ్బందుల నుండి కుటుంబాన్ని కాపాడుతుంది.

మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. ఎవరైనా మైనర్లకు బైక్ ఇస్తే, వారిపై మరియు వారి రక్త సంబంధీకు లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. మీరు క్షేమంగా ఇంటికి వస్తారని మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారు. మీ ప్రయాణం సురక్షితంగా సాగాలి అని ఎస్ఐ గారు వాహనదారులను కోరారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# విలాసాగర్‌లో మినీ హాల్ నిర్మాణానికి శ్రీకారం



**బోయిన్ పల్లి మండలం / ఫిబ్రవరి 8 ,(చట్టం న్యూస్) :** విలాసాగర్ గ్రామంలో హనుమాన్ గుడి వద్ద మినీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు,దాతలు మాదడి సతీష్ రావ్,సంబ శ్రీనివాస్,పోలె పర్శారాం,ఏముండ్ల బాలరాజు,పోలె ఐలయ్య,పోలె మహేష్ గార్ల సహకారంతో మినీ హాల్ కోసం స్లాబ్ పోశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్యతో పాటు పసికంటి వెంకటేష్,ఏనుగుల ప్రశాంత్,పైండ్ల చందు,పైండ్ల మహేష్ ,శేఖర్ రావ్,వెంగళ్ రావ్,గోట్ల భూమయ్య,ఐలయ్య,పైండ్ల వేణు,పైండ్ల అనిల్,బొప్పేన శ్రీనివాస్,బొప్పెన అనిల్,సంబ మహేష్,గంగాధర సురేందర్,మొగిలిపాలెం గట్టయ్య సాగరం నాగరాజు,గంగాధర శ్రీకాంత్,ఒల్లెం గంగరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం పొందిన మధుసూదన్ సన్మానించిన రెడ్డి సంఘం ;



**బోయిన్ పల్లి మండలం / ఫిబ్రవరి 8 ,( చట్టం బ్యూరో ) :** మండలం తడగొండ గ్రామానికి చెందిన వంచ మల్లారెడ్డి లక్ష్మి కుమారుడైన మధుసూదన్ రెడ్డికి ల్యాబ్ టెక్నీషియన్ ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సందర్భంగా తడగొండ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గ్రామ రెడ్డి సంఘం కార్యవర్గం, మాజీ కార్యవర్గం, పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ నూతన కమిటీ ఏర్పాటు.



**గొల్లపల్లి ఫిబ్రవరి 08( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలోని అగ్గిమల్ల గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ కొరకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . ప్రెసిడెంట్ గా పాల సాగర్,వైస్ ప్రెసిడెంట్ సట్టనందయ్య, క్యాషియర్ గా బండి రవి, సెక్రటరీగా మారం హరీష్, సలహాదారుడిగా కొక్కు సురేష్,సంయుక్త కార్యదర్శిగా కత్తి మహేష్, సహాయక కార్యదర్శిగా బండి మల్లేష్, ని కమిటీ సభ్యులు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కంకణాల వసంత- లక్ష్మణ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు కుల సంఘాల పెద్దలు యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ఎజెండా.. వార్డులలో దద్దరిల్లుతున్న ప్రచారం.


పెగడపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు





**పెగడపల్లి, ఫిబ్రవరి 08( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు ధర్మపురి మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్,9 వార్డ్ కౌన్సిలర్ ఇద్దరికి మద్దతుగా కొప్పుల ఈశ్వర్ గారి ఆదేశానుసారం 2వ వార్డు అభ్యర్థి రామక్క, 9వ వార్డు అభ్యర్థి జట్టి విజయలక్ష్మి- రాజన్న గార్ల విజయం కొరకు ఇంటింటి ప్రచారం పెగడపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు అందరూ కేసీఆర్,నాయకత్వం కొప్పుల ఈశ్వర్ నాయకత్వం వర్ధిల్లాలని జేజేలు కొడుతూ ప్రచారంలో ప్రతి ఇంటింటికి తిరిగారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ఇరువురాల ఆనందం, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, రాచకొండ ఆనంద్, సాయిని రవీందర్, వెల్మ సత్యనారాయణ రెడ్డి, మడికల తిరుపతి, నాగుల రాజశేఖర్ గౌడ్, బల్సాని శ్రీనివాస్ గౌడ్, చెన్నం తిరుపతి, మల్లేశం,నా రాజిరెడ్డి,విజయ్ యాదవ్,సంజీవరెడ్డి, జిట్టావేణి శ్రీనివాస్,ధర్మపురి వాసులు అనేక మంది ప్రచారం పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్ర మంజునాథ్ స్వామి ప్రథమ వర్షకోత్సప్రారంభం 09-2-2026



**అందోల్ మండల్ ప్రతినిధి ఫిబ్రవరి 8 (చట్టం)న్యూస్ :** అందోల్ మండల్ పోతిరెడ్డి పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మంజునాథ స్వామి దేవాలయం ప్రథమ వర్ష కో త్సవం ప్రారంభం09-02-2026 ఘనంగా ఏర్పాట్లు పనులు చేపట్టిన గ్రామ సర్పంచ్ విజేయాలక్ష్మి పోతిరెడ్డిపల్లి గ్రామాలోప్రజలకు అలాగే చుట్టుపక్కల నుండి వొచ్చే పక్తులకు ఎలాంటి ఇబందులు రాకుండా గుడి ప్రాంగణంలో మరియు చుట్టుపక్కల శుభ్రం చేయడం జరిగింది అలాగే వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు గోతులతో అక్కడక్కడ ఉండడం వలన మన పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుండి శ్రీ మంజునాథ స్వామి దేవాలయం వరకు రోడ్డుమరమ్మతులు చేయడం జరిగింది

# 15వ వార్డ్ చకిలేల అలివేణి నాగరాజు ను గెలిపించండి...

- **9 వ వార్డ్ లో కిన్నెర కవిత సతీష్ ను గెలిపించండి...**
- **బి ఆర్ ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్.**
- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, ఫిబ్రవరి 08(చట్టం న్యూస్) :** తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో 15 వ వార్డ్ అభ్యర్థి గా చకిలేల అలివేణి నాగరాజు,9వ వార్డ్ అభ్యర్థి గా కిన్నెర కవిత సతీష్ లు బి ఆర్ఎస్ అభ్యర్థులు గా పోటీ చేస్తున్నారని వారి కార్ గుర్తుకు ఓటు వేయాలని బి ఆర్ ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్ ఓటర్ల ను కోరినారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు..వార్డ్ ప్రజల కు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తూ జవాబుదారి తనంగా పని చేస్తామని తెలిపినారు. గతంలో తొర్రూర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు రెండుసార్లు వార్డ్ మెంబర్గా చకిలేల .నాగరాజు అభివృద్ధి చేశాడని దానికి కారణం గరుగు బాయ్ డ్రైనేజీ కానీ పోయినసారి ఎన్నికలలో తొమ్మిదవ వార్డ్ నుంచి చకిలేల అలివేణి నాగరాజు అఖండ మెజారిటీతో గెలిచి వార్డు ఎంతో అభివృద్ధి చేశారని. తొమ్మిదో వార్డ్ 15వ వార్డు లో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ మరియు ఫిష్ మార్కెట్. కలదు. తొమ్మిదో వార్డ్ 15వ వార్డు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి పనిచేసే వ్యక్తులకు అందరికీ అందుబాటులో ఉండే చకిలేలా అలివేణి నాగరాజు, కిన్నెర కవిత సతీష్ ల ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మూడవ వార్డులో బిజెపి ప్రచార జోరు.

**బిజెపి అభ్యర్థి ధారావత్ రంగమ్మ.**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో బిజెపి బీఫామ్ పొందిన ధారావత్ రంగమ్మ వార్డులోని ఇంటి ఇంటి గడపగడప ప్రతి ఓటర్ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రచారం చేస్తూ నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులను గ్రామపంచాయతీకి వచ్చే నిధుల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి పథకాలను గుర్తు చేస్తూ వారి ప్రచారం కొనసాగించారు ఈ యొక్క కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో బిజెపి ప్రభుత్వం చేసినటువంటి ఉచిత బియ్యం పంపిణీ మరియు కేంద్ర ప్రభుత్వశీ ఆదుకున్నటువంటి తీరును వారు గుర్తు చేశారు . నరేంద్ర మోడీ చేసినటువంటి పనులను గుర్తించి మూడో వార్డులో అధిక మెజార్టీతో మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి మున్సిపాలిటీ అభివృద్ధి కి తోడ్పడాలని వారు ఓటర్ మహాశయులను కోరారు ఈ యొక్క కార్యక్రమంలో బోడ సుమన్ వేముల సందీప్ రెడ్డి బూఖ్య విజయ కమలమ్మ బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా నిలిచిన కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి - మాజీ ఎంపీ నామ

- **రాష్ట్రంలో తాగు, సాగునీరు, విద్యుత్ కష్టాలు లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్ - మాజీ ఎంపీ నామ**
- **ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది - మాజీ ఎంపీ నామ**
- **కాంగ్రెస్ అంటేనే యూరియా కష్టాలు, రైతాంగానికి అవస్థలు - మాజీ ఎంపీ నామ**






**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 08 :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు. ఆదివారం నాడు బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి చైర్‌పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి, 18వ వార్డు అభ్యర్థి రాచబంటి శ్రీదేవి, 19వ వార్డు దామ ఉమ, 17వ వార్డు రాచర్ల పద్మ, 10వ వార్డు కిన్నెర కృష్ణ, 11వ వార్డు దొంతెబోయిన వెంకటేశ్వర్లుల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో తాను రెండు సార్లు పార్లమెంట్‌కు వెళ్లడం జరిగిందన్నారు. పదిహేడవ లోక్‌సభలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై పోరాడి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టామన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో నాలుగు కోట్లతో శాంతినగర్ నుండి లాలాపురం వరకు బీటీ రోడ్ మంజూరు చేయించడంతో పాటు గ్రామంలో అనేక సీసీ రోడ్లు వేయించడం జరిగిందన్నారు. అలాగే నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బోర్లు వేయించడం, మొదటిసారి ఎంపీ అయినప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక లక్ష గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బంధు, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రైతాంగానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో తాగు, సాగునీరు, విద్యుత్ కష్టాలు లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ అంటేనే యూరియా కష్టాలు, రైతాంగానికి అవస్థలు అని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఆయన సూచనల మేరకు పార్లమెంట్‌లో కేంద్రంపై పోరాడి రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు తీసుకువచ్చి అందుబాటులో ఉంచామన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డుతో నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వైరా నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12నా దేశవ్యాప్తసమ్మె లో పాల్గొనండి

- **AIFTU రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్**
- **రత్నకుమార్ పిలుపు ;**




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 8,( చట్టం బ్యూరో) :** జిల్లాకేంద్రం లోని శాంతి నగర్ లో, రైతుకూలీ సంఘం (RCS ),అఖిల భారత కార్మిక సంఘాలసమాఖ్య (AIFTU) ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.
సమావేశానికి ముఖ్య వక్తలు గా AIFTU రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రత్నకుమార్, రైతుకూలీ సంఘం (RCS) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం హాజరై మాట్లాడుతూ..... ఫిబ్రవరి 12నాడు జరుగు దేశవ్యాప్త సమ్మెలో భవననిర్మాణ కార్మికులు భాగస్వాములు కావాలని, సమ్మెను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.
కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను AIFTU, రైతుకూలీ సంఘం (RCS )తెలంగాణ రాష్ట్ర కమిటిలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. 29కార్మిక చట్టాలనుమార్చి 4కోడ్ లుగా, 3రైతువ్యతిరేక చట్టాలను అమలు చేయడం వల్ల ఎంతో పోరాట పటిమ, త్యాగాలతో, బలిదానాలతో సాధించుకున్న హక్కులు కనుమరుగ పోనున్నాయన్నారు. ప్రభుత్వాలు నేడు సామ్రాజ్యవాద కార్పొరేట్ దళారులకు దాసోహం చెందారన్నారు. పరిశ్రమలను, వ్యవసాయ రంగాలనుధ్వంసం చేస్తు స్వదేశీ ముసుగులో విదేశీ శక్తులకు పాదాసేవ చేస్తుంది కేంద్రంలోని బీజెపీ ప్రభుత్వం అన్నారు. కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అడవులను, సహజ సంపదలను అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్ పేర నేటికీ నరమేధం కొనసాగుతుందన్నారు. అందులో భాగంగానే 6-2-2026నాడు సిర్వోంచ-గడ్చిరోలీ మధ్యబ్రామగడ్అడవుల్లో సిపిఐ మావోయిస్టు నాయకులు కామ్రేడ్ లోకేటి చందర్ ఏప్రభాకర్ ఏ, పద్మాల్ స్వామి తో పాటు 7మందిని క్రూరంగా కాల్చి చంపడం జరిగింది రాజ్యాంగంలోని హక్కులు హరించడమే కాక రాజ్యంగన్నే మార్చాలని మను ధర్మాన్ని కొనసాగించాలని బీజేపీ చేసే కుట్రలను దేశావ్యాప్త సమ్మెతో ఎదుర్కొందామన్నారు.
ముఖ్యంగా అసంఘటిత కార్మికుల తోపాటు గ్రామీణ పెదలు జీవనోపాధి కోల్పోయే ప్రమాదా ఘంటికాలు మొగుతున్నాయి. కార్మిక రైతు హక్కుల కోసం ఫిబ్రవరి 12నాడు దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో AIFTU నాయకులు బుద్దుల రమేష్,ఘా. శంకర్, +.సురేష్, రవీందర్ కోరేపు మల్లేష్, లలిత, మమత, లక్ష్మి పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో గులాబీ జోష్..

**వాడవాడల జోరుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం.**



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 8, చట్టం న్యూస్,:** ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్న మాజీమంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్. మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి ఏనుగుల రాకేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు కి అడుగడుగునా మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 7 వార్డు లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ శోభారాణి,వార్డు ఇన్చార్జి మాజీ జెడ్పిటిసి గుగులోత్ శారద రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో 8 వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శిరీష నరేష్, వార్డు ఇంచార్జి కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపెల్లి రవి గౌడ్, అజ్మీరా నారాయణ ఆధ్వర్యంలో చేసిన సమావేశంలో ఇంచార్జి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..మనం వేసే ఓటు అభివృద్ధిలో మార్పు తేవాలి అన్నారు,కారు గుర్తుకు ఓటేస్తే.. ఎంత అభివృద్ధి జరిగిందో చూసింద్రు,
కాంగ్రెస్ కు ఓటేస్తే ఎంత ఆగమైనమో ఈ రెండేళ్ళలో తెలిసింది,2014 కు ముందున్న రోజులే మళ్లీ వస్తున్నయ్,కెసిఆర్ కు మించి ఏదో ఇస్తామంటే కాంగ్రెస్ ను నమ్మి మోసపోయింద్రు,కెసిఆర్ కు ఓటేస్తే 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుభీమా, తాగు, సాగు నీళ్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,ఆసరా పెన్షన్లు ఇలా అనేక సంక్షేమ ఫలాలు అందినయ్ అన్నారు,ఇచ్చిన హామీలే కాదు ప్రజలకు అవసరమైనా అనేక పథకాలు పెట్టిన ఘనత కెసిఆర్ ది,కానీ కాంగ్రెస్ కు ఓటేస్తే అరాచకం, నిర్లక్ష్యం, కొట్లాటలు, గొడవలు, కేసులే అన్నారు, అడ్డగోలుగా ఇచ్చిన హామీలు ఇంకా ఎప్పుడు అమలు చేస్తారో చెప్పరు,కానీ ఎన్నికలొస్తే మాత్రం డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెడతరు.రేవంత్ ఓటమి భయంతోనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుండు..అడ్డగోలు మాటలు, బూతు పురాణాలు తప్ప.. ఆయన బాష తీరు మారదు..ప్రశ్నిస్తే అక్రమ కేసులతో ఇబ్బందులు పెట్టి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు..మీలాగా చిల్లర రాజకీయాలు చేయం.. బీఆర్ఎస్ శ్రేణులు సంయమనం పాటిస్తున్నారు అన్నారు,కెసిఆర్ నేర్పింది అభివృద్దే.. అరాచకాలు కాదు..గతంలో కాంగ్రెస్ అరాచక పాలన తెలిసికూడా మరోసారి అవకాశం ఇచ్చింద్రు..రెండేళ్లుగా మళ్లీ వాళ్ల పాత పద్ధతులే.. అరాచక నిర్లక్ష్య పాలనే..అందుకే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధిచెప్పాలి అన్నారు, అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మంచి ఆదరణ లభిస్తుంది..ప్రజలంతా గులాబీ దండుకు బ్రహ్మాండంగా మద్దతు తెలుపుతున్నరు,ఇదే ఉత్సాహంతో అన్ని మున్సిపల్ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేయాలి అని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు రాంపెల్లి అబ్బయ్య గౌడ్,బాలాజీ,జి ఎన్ రెడ్డి, ఊరుకొండ శ్రీనివాస్, పేపర్ శ్రీనివాస్,గోల్కొండ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతాం..


- **కొంకొత్తగా తీర్చిదిద్దుతాం..**
- **కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి..**
- **స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి పెద్ద పీట..**
- **కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 8 ,(చట్టం బ్యూరో) :** గ్రామపంచాయతీ నుంచి ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో చేరిన కొత్తపల్లి డివిజన్ల డివిజన్లను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. ఆదివారం కొత్తపల్లిలోని 17, 18 డివిజన్లో కార్నర్ మీటింగ్ లో మంత్రి తుమ్మల తో కలిసి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ కార్నర్ మీటింగుకు డివిజన్ నుంచి మహిళలు అశేష ప్రజానీకం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే తనతో పాటు జిల్లా మంత్రులు రాజేందర్ రావు కలిసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అభ్యర్థులు లతా ప్రభాకర్ రెడ్డి, హనుమంత రెడ్డి ను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొత్త పెల్లిని కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోనే అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిపే బాధ్యత మేము తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తపెల్లిలో స్మశాన వాటిక సమస్య పరిష్కరిస్తామని ఇండ్ల సమస్యను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా 272లో దళితులకు ఇచ్చిన ఫ్లాట్లకు సంబంధించిన సమస్యను త్వరలో పరిష్కారం చేస్తామని కలెక్టర్ ను పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించామని పేర్కొన్నారు. అదేవిధంగా ఐకెపి సెంటర్ నిర్వహణకు స్థలం కేటాయిస్తామని అదేవిధంగా ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. కొత్తపెల్లిలో నేత కార్మికులు అత్యధికంగా ఉన్నారని నేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. నేత కార్మికులకు రుణమాఫీ చేశామని వారికి చేతినిండా పని కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ చీరల తయారీ కూడా నేత కార్మికుల అప్పగించామని నేత కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ మోసపూరిత బీఆర్ఎస్ బిజెపిల మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అభివృద్ధి ఏం చేయలేదని కబ్జాలు దోపిడీలు మాత్రం చేసిందన్నారు. బీఆర్ఎస్ బిజెపిలను ఎన్నికల్లో బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం రాచకొండ ప్రభాకర్ బండ గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డివిజన్ ప్రజలు డివిజన్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీతోనే నా ప్రతి శ్వాస



నీతో తొలి అడుగు వేసిన నాటి నుంచే
నా జీవితానికి అర్థం దొరికింది
ఆనందం ఆహ్లాదం సంతోషం
నీ నవ్వులలోనే నిద్రపోయాయి

చిరు ఆశలు చిగురించిన నా మనసుకు
నువ్వే మమతల తొడుగు
నువ్వే ఆనందాల పందిరి
నువ్వే సిరుల సంపదల మందిరం

నీవు నా ప్రక్కన ఉంటే
భయాలన్నీ మౌనమవుతాయి
కొండంత ధైర్యం
నా గుండెల్లో పుట్టుకొస్తుంది

నీ తోడు నీడగా మారి
మలి పొద్దు దాకా
నన్ను కాపాడే
రక్షక గొడుగవుతావు

అందుకే
కట్టమైనా నట్టమైనా
ఇట్టంగా నా ప్రతి క్షణం
నీతోనే పంచుకుంటా

నీతో కలిసే ఉంటా
బంధనాలను ప్రేమగా అల్లుకుంటా
అక్కున చేర్చుకుని
నొచ్చుకోకుండా నిన్నే మెచ్చుకుంటా

నన్నే నమ్మి
నాతో కలిసి నడిచివచ్చావు
నా ఇంట అడుగు పెట్టి
నా జీవితం వెలుగులతో నింపావు

సిరుల పంట కుప్పలు పోసి
సంతోషాల శిఖరాలు నిలబెట్టి
కన్నీరు జారనీయకుండా
నాకోసం మన కోసం
నిబ్బరంగా నిలిచావు


కుటిలత లేని నీ మనసే
నీ నిజమైన అందం.
అదే నీ త్యాగం
అదే నీ సౌభాగ్యం

నీ ప్రేమలోనే
నా కుటుంబ సౌఖ్యం
నీ తోడులోనే
నా జీవన సుఖం

నీతోనే నా ప్రతి శ్వాస
నీతోనే నా ప్రతి శాశ్వతం

రచన:
సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్
చురకశ్రీ, కావలి
నెల్లూరు జిల్లా

## అందాలరాశి అప్సర మేనక



పాల కడలి మథన మందున జనించిన మేనక,
పాకశాసనుని కొలువున నాట్యమునకు నెలవైన కన్యక!

అత్యంత సౌందర్యముతో మెరిసెడి నాక లోక యింతి,
అమోఘమైన ప్రతిభా సామర్థ్యములను కలిగిన మేలుబంతి!

బ్రహ్మర్షి విశ్వామిత్రుడు సృష్టించిన త్రిశంకు స్వర్గము,
బలసూదనుడు బ్రహ్మర్షి తపమునకు చేయదలచె భంగము!

అందాలరాశి మేనకను ఆయుధముగ ప్రయోగించె గోత్రభిదుడు,
ఆమె అందమునకు మురిసి వశుడయ్యెను గాధి సుతుడు!

విశ్వామిత్ర,మేనకల అనుగు సంతానమే శకుంతల,
విశ్వమునకు భరత చక్రవర్తి నిచ్చిన అద్భుత మహిళ !

కవి కాళిదాసు వర్ణించిన మేనక అపురూప సౌందర్యము,
కమనీయము గాదే కావ్యము అభిజ్ఞాన శాకుంతలము!

ప్రబంధ నాయికలను తలదన్నెడి అందము మేనకది,
పద్యములతో వర్ణించలేని ప్రజ్ఞ గాదే ఆమెది!

మేనక గాదే నాకమున అపురూప లావణ్యరాశి,
మేదినిలో కానరాదు మేనక వంటి అందాలరాశి!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## 33 కోట్ల దేవుళ్ళు సనాతన ధర్మం అంతరార్థం గ్రహించాలి



విశ్వంలో అన్ని భాషలకు తల్లి భాష దేవ నాగరలిపి గల భాష సంస్కృత భాష! మనం చెప్పుకునే 33 కోట్ల దేవతలు అంటే సంస్కృతంలో కోటి అంటే విధము లేదా రకము అని అర్థం, అంటే ఈ మానవ జీవితాన్ని జీవాత్మను శాసించే స్థితి కల్పించే నడిపించే దేవు ళ్ళు, ప్రకృతి సహజ సిద్ధంగా 33 రకాలని అంతరార్థం! కానీ దీనికి విపరీతార్థంతీయరాదు!

అది ఏమన, 11 మంది ఆది త్యులు12 మంది రుద్రులు ౦8 మంది వసువులు ౦2 యిద్దరు అశ్విని దేవతలు కలిపి 33 రకాల దివ్య దేవి దేవత పరబ్రహ్మ పరమాత్మ స్వరూపసహజప్రకృతిశక్తులు.

పంచభూత మిళిత భూమి ఆకాశం నీరు వాయువు అగ్ని
సంభూత, సూర్య చంద్రుల నుండి విటమిన్డి,కె,సంశ్లేషణ,
మూలికలు,శ్వాసబాష్పోత్పాక క్రియలు,పర్యావరణ ఆర్ధ్రత, శరీర రక్త వాత పిత్త మేహ నాడి నిర్మాణ శాస్త్రం, ప్రకృతి మానవ హార్మోనీ,సైకోఫిజియో లాజికల్సమతాస్థితి, పశు పక్షి జంతు క్రిమి కీటక అటవీ సంపద ద్వారా పర్యావరణ సమతుల్యత పొందుటకు పైన చెప్పిన దైవీ శక్తుల వరప్రసాదమే!

దైవే అబలే దుర్బలే
ఆస్తికత్వం జీవన అలంకారం

డాక్టర్ ప్రాత రాజశేఖర్,
ప్రభుత్వ విశ్రాంత గురుకుల

## సమ్మక్క సారక్క జాతర



గజ్జె కట్టు, ఆట ఆడు
మద్దెల కొట్టి పాట పాడు
ఎగిరి గంతెయ్యరా
ఎనమాండ్ల మా సాయి
డప్పు కొట్టి దరువెయ్యరా
ఎనమాండ్ల మా సాయి!!


తబులా కొట్టు, బ్యాండు కొట్టు
తకధిం తకధిం నాట్యం చేయి
శివమెత్తి ఆడరా
ఎనమాండ్ల మా సాయి
చిందేసి ఆడరా
ఎనమాండ్ల మా సాయి!!

బండి కట్టు, బండ్లను కట్టు
ఎలపట దాపట ఎడ్లను గట్టు
బండ్ల నిండా జనాన్ని నింపు
ఎనమాండ్ల మా సాయి
పరుగులు తీసి పందెమేయరా
ఎనమాండ్ల మా సాయి!!

అదిగో వచ్చిందిరా మేడారం పొలిమేర
సమ్మక్క సారక్క దేవతల జాతర
దరువేసి కొట్టరా
ఎనమాండ్ల మా సాయి
ఢంకా బజాయించరా
ఎనమాండ్ల మా సాయి!!

జంపన్న వాగులో స్నానమాడి పోదాము
ఆ తల్లుల పాదాలకు ప్రణమిల్లి వద్దాము
మన ఎత్తు బంగారం ముడుపు కట్టి వద్దాము
సమ్మక్క సారక్కల దీవెనతో మనింటికి మర్లుదాం
!!గజ్జె కట్టు ఆట ఆడు!!

మిత్రాజి
( గుండవరం ప్రభాకర్ రావు పంతులు )
అత్వెల్లి గ్రామం, మేడ్చల్ జిల్లా




## పరవశం మాత్రమే కాదు, పాటంటే



పాటంటే కాదు కేవలం పదాల అల్లిక.
పాటంటే కాదు కేవలం సరిగమల ఆలాపన.
పరవశించటం మాత్రమే కాదు, ఒక పాటంటే.
మనసులు కదులుతాయి, సరైన పాట వింటే.
అదే మనసులు రగిలిపోతాయి, ఒక పాట లయ వింటే.
కేరుమని ఏడ్చే పిల్లవాడిని, కేరింతలు కొట్టిస్తుంది పాట.
కలతలతో నిండిపోయిన మదిని హాయిగా జోల పాడుతుంది, పాట.
నీ చెరిగిపోయిన గతాన్ని , మళ్లీ గుర్తు చేస్తుంది ఒక పాట.
చెదిరిపోతూ కనిపిస్తున్న భవిష్యత్తుపై ఆశలు రేపుతుంది, ఒక పాట.
అక్షరాల కూర్పు , పదాల అల్లిక మాత్రమే కాదు పాటంటే.
శృతిలయలతో కూడిన ఒక పాట నెమలితో నాట్యం చేయిస్తుంది.
ఒక పాట వింటే గోవులు పరవశించి పాలిస్తాయి. లాలిస్తాయి.
భక్తిపూర్వకమైన పాటలు కొంతమందిలో తెప్పించగలవు, పూనకాలు.
పాటలు వింటుంటే మనకు తెలియకుండానే అద్భుతంగా నర్తిస్తాయి, పాదములు.
ఒక పాట కఠినమైన శిలను కూడా కరిగించగలదు.
ఒక పాట కఠినమైన మహారాజుల మనసును కూడా తట్టి లేపగలదు.
అమ్మ పాడే జోలపాట, లాలి పాట, మనము విన్న మొదటి పాట.
అన్నట్లు అమృతానికి కూడా లొంగని అనారోగ్యం పాటకు లొంగుతుంది.
లయబద్ధంగా సాగే సన్నాయి వాద్యానికి గంగిరెద్దు తల ఊపుతుంది.
పాటలు పుడతాయి మానవ జీవితాల నడక నుంచి.
పాటలు తడతాయి, మానవ జీవితాల నడతను కూడా.
అన్నమయ్య పాటలకు పరవశించిన శ్రీనివాసుడు దిగి వచ్చాడట.
రావణబ్రహ్మ స్తోత్రానికి సాక్షాత్తు ఆ కైలాసవాసుడు నడిచి వచ్చాడట.
త్యాగరాజ భాగవతార్ చేసిన గానానికి శిలలు కరిగిపోయాయట.
తిరుప్పావై స్తోత్రాలు పాడిన గోదాదేవి , శ్రీరంగనాథుని పెండ్లి ఆడినదట.
పాట మానవుని బాట. పలుకుతుంది ప్రతి నోట. ప్రతి చోట.

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

## బహుముఖ ప్రజ్ఞాశాలి చిలకమర్తి...



పండిత పామరులను తన రచనల ద్వారా ప్రేరణనిచ్చిన కవి చిలకమర్తి

నాటకకర్తగా, పాత్రికేయునిగా విద్యావేత్తగా, సంఘసంస్కరణ కర్తగా వినుతి కెక్కిన ప్రజ్ఞాశాలి.

ఇరవైరెండు సంవత్సరాల ప్రాయంలో వ్రాసిన గయోపాఖ్యానం నాటకం తెలుగు సాహిత్యంలోనే ప్రభంజనం.

కాదేది కీర్తికి అనర్హం అన్నదానికి ప్రతీకగా తన స్వీయచరిత్రను చూపు లేనప్పటికీ వ్రాయించి భావి తరాలకు మార్గదర్శనమైన సరస్వతీమాత మానసపుత్రులు.

అన్నదానం, వస్త్రదానం, గృహదానం, భూమిదానంల కంటే విద్యాదానం గొప్పదని చదువు ప్రాధాన్యత తెలియచేసిన విద్యావేత్త.

భరతఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చు చుండ
యన్న పద్యం ద్వారా తెల్లదొరల పాలనను వ్యతిరేకించిన దేశభక్తుడు .
.
సరస్వతి పత్రిక సంపాదకులుగా సౌందర్య తిలకం, పార్వతీ పరిణయంలు వ్రాసి అందించిన రచయిత.

గణపతి నాటకంలో హాస్యభరితమైన గణపతి పాత్ర నేటికి చిరస్మరణీయం.

హరిజనులకోసం కులమత వర్ణవివక్షత పోవడం కోసం కందుకూరి వలె పోరాడిన సంఘ సంస్కర్త చిలకమర్తి

బహుముఖ ప్రజ్ఞాశాలి చిలకమర్తి లక్ష్మీ నరసింహం గారి ప్రతిభను ఆంధ్రవిశ్వవిద్యాలయం అత్యుత్తమ కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించెను.!!

కవి మిత్ర, సాహిత్య రత్న,
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖ పట్నం



## ఎంత వింత లోకమాయె



ఎంత వింత లోకమాయె
ఏమందును లోకం గురించి
బంధాలన్నీ తెగిపోవుచుండ
స్వార్థమన్నది ఎక్కువగుచుండె

అన్నదమ్ములు ఆస్తులకోసమే
ఆప్యాయతలను మరస్తున్నరు
తోబుట్టువులు వాటాల కోసమే
ప్రేమలకు దూరమగుచున్నారు

ఆస్తులకోసం తల్లిదండ్రులను
చంపుటకు వెనకాడుటలేదు
కాముకులై భర్తలను సైతము
హతము చేయిస్తూ ఉన్నారు

కట్టుకున్న ఆలిని చంపుటకు
కూడా వెనుకాడుట లేదీనాడు

కన్న కొడుకు కూతురులతో సహ
ఆత్మహత్యలకు పాల్పడుచుండిరి

అయ్యో! రామా ఏమి కలికాలం
ప్రాణాలకు విలువ లేకుండా పోయే
అనునిత్యం ఇలాంటి ఘోరాలు
అంతటా జరుగుచునే యున్నవి

ప్రేమ పేరుతో అత్యాచారాలు
అనుదినం జరుగుచునే యున్నవి
ప్రేమ వికటించి హత్యానేరాలు
అనునిత్యం సంభవించుచున్నవి

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## వాగ్దేవి దయయొకటే సర్వార్థ దాయకం



మందాక్రాంత
సంపాదింపన్ జగమెరుగ శశ్వత్ యశశ్చంద్రికల్ వీ
క్షింపన్ మాంగళ్యములు గలుగన్ క్షేమమున్బొంది యానం
దింపన్ ధర్మార్థములరయగా ధీయుతంబైన సూక్తుల్
నింపన్ వాగ్దేవి దయయొకటే నీసుతున్ శారదాంబా

మందాక్రాంత
గంతుల్వేయన్నెరుగను మతిన్ గాత్ర సంగీతమున్ స
చ్చింతాశాస్త్రార్థమరయను సచ్ఛీలశస్త్రాస్త్ర కావ్యాం
తాంతర్యంబున్ దయదెలుపు విద్యాప్రసాదాంబికే నిన్
జింతాకంతైనను దలుప నీచిట్టి సూతిన్ భవానీ

మందాక్రాంత
రావమ్మా శారద శుభముహూర్తంబు వేంచేసి వేచెన్
గ్రావాగ్రంబంతయ్యు బసిమి సౌఖ్యంబు వర్థిల్లె మేఘా
ళీ వర్షించెన్ బులకలమొనల్లేచి నర్తించె నమ్మా
కైవల్యంబిచ్చు గవనమిడన్ గావగా శారదాంబా

మందాక్రాంత
ఉల్లాసంబల్లదె గనపడెన్ యూర్ధ్వమై ప్రాణుడే సత్
సల్లాపంబుల్ నుడవ గమనోత్సాహియై వేదముల్ దా
వల్లించున్ గాలగమనము నవ్యక్తమౌయాత్మ భూతుల్
తల్లీలన్ లిబ్బులొసగదగున్ దల్లిరో శారదాంబా

మందాక్రాంత::
భావాలెచ్చోట పరిమళ సౌభాగ్య మందించునో యే
భావాలన్గాంచి యెదహృది విప్పారి యానంద చైత
న్యావేశోత్తాండవమునను దివ్యాత్మ సంశుద్ధి యోగ
శ్రీ వారాశిన్ గలుపుము దయన్ జిన్మయీ శారదాంబా

మందాక్రాంత
లేరాలోకాన గవివరులున్ లేవొకో కావ్యశోభల్
తీరౌ ఛందస్సుల సొగసులందీయగం దీయరా లే
మా రాళ్ళన్నీరుగ గరుగగా మంచి శిల్పంబులన్ స
చ్చారిత్రంబుల్ బలుక దయతో సాయమిమ్మా భవానీ

మందాక్రాంత
ఆయాసంబించుక నెఱుగ నీ యాటలన్ బాటలన్ మా
కాయమ్మానంద మొదవ మహాగాత్ర సంగీతిలో మీ
శ్రేయస్సౌభాగ్యము బెరుగ నారీసహస్రంబుతో నా
మాయాగోవిందు మురిపెము నిమ్మా మహావాణివమ్మా

మందాక్రాంత
ఆహ్వానంబంపెద బదములం దాశ్రయంబై యశఃశ్రీ
యాహ్వానంబాధ్వర హుతములన్ ధ్యానమైశ్వర్యమిమ్మా
యాహ్వానంబందియు మహిమలల్లాడు నీస్తోత్రముల్ మా
కాహ్వానంబై సుగమసుగతుల్ గల్గగా శారదాంబా

మందాక్రాంత
సంపత్తెంతెంత బెరిగిన విశ్వాసమంతంత హెచ్చున్
సంపత్తున్ ద్రుంచిన దనువులో సత్త్వమేజచ్చు ఛీ యే
సంపత్తిన్ దండ్రి నృపరిపు ద్రుచ్చాదు లాశించరో యా
సంపత్తిన్ దల్లి యొసగుత సత్సౌఖ్య మాహ్లాదదాయీ

మందాక్రాంత
వేదాళిన్ గూర్చిన బతికి దుర్భేద్య ద్వంద్వార్థ సారం
బోదార్పున్నించిన ధనికి బాపోద్ధతిన్ ద్రుంచి బ్రోవన్
మోదంబున్జూపు నలువకు నీమోము నద్దంబునయ్యెన్
మాదారిన్ జూపు నిలుపదగున్ మన్ననల్ శారదమ్మా

రచన::శంకర్ జీ డబ్బీకార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

## మాట బలం...!



బాధ పడే వారికి
ఓదార్పు మాటలు
బలమైన మనో ధైర్యము
అండగా నిలిచే ఆత్మస్థైర్యము.
హృదయ అలజడిని
తగ్గించే ఔషధం
మానసిక సంక్షోభముని
నిరోధించే నమ్మకం
కారుతున్న కన్నీళ్లనీ
తుడిచే ఆపన్నహస్తం
కనపడని గమ్యాన్ని
చూపే దిక్సూచి మార్గం.
మాట బలం
మనసును శాంతపరచును
మనిషిని బలపరచును
ఆపద తొలగించును
ఆశయం వైపు నడిపించును.
అనవసరంగా మాట్లాడితే
తిప్పలు తెచ్చును
కష్టాలలో తోసును
సుడిగుండాలు సృష్టించును
ఊసలు లెక్కపెట్టించును.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం

# 8వ వార్డులో దూసుకు పోతున్న కాంగ్రెస్

- 8 వార్డు కాంగ్రెస్ నల్లేరు పై నడకే
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి.
- వార్డు మార్పుకోసం, అభివృద్ధికోసం వస్తున్న మీ ముందుకు అభివృద్ధే లక్ష్యం.
- వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తూ, ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఆదరించండి.
- డోర్నకల్ నియోజకవర్గ ఏమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఆశయాలతో మీ విసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి.



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 8 చట్టం న్యూస్, :** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డులో విసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గం ఏమ్మెల్యే ఆశీస్సులతో ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, వార్డు అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రజా సమస్యలు,8వార్డులో సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని లోతైన అవగాహనతో మీ ముందుకు వస్తున్న ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రతి ఇంటింటికి చేరువయ్యే విధంగా ఆయన ప్రచారం స్థానికంగా విశేషంగా మారింది. వార్డులో తాగునీటి సమస్యలు, డ్రైనేజీవ్యవస్థలు,వార్డులో రహదారులు, అభివృద్ధి సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూవడమే తన లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేసే ప్రజా ప్రతినిధిగా నిలుస్తానని వారు హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా వృద్ధులకు, మహిళలకు, యువతకు, పేద వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన పథకాలను వార్డు స్థాయిలో అమలు చేయడమే తన లక్ష్యం అని అన్నారు. గతంలో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవమే తన రాజకీయ ప్రయాణానికి బలమని ఆయన అన్నారు. 8 వార్డును కాంగ్రెస్ విజయం ఎప్పుడో కాయం అయింది అని నాయకులు, ప్రజలు అభిప్రాయ పడుతున్నారు, కాంగ్రెస్ పార్టీ పథకాలు అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే నా సంకల్పం, ప్రజల నమ్మకమే నా బలం, ప్రతి కుటుంబానికి అందు బాటులో ఉండే కౌన్సిలర్గా వని వేస్తానని వారు హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు సీరియల్ నెంబర్ 2 చేతి గుర్తుపై వేసి నన్ను అధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను వేడు కుంటున్నాను. వార్డు భవిష్యత్తును కలిసి నిర్మిద్దాం అని ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి సందర్శనలు, సమావేశాలు, యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమవుతున్న అనూహ్యంగా మంచి ఆదరణ లభిస్తున్నట్లు స్థానికులు తెలియ జేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలమైన కేడర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో ఉన్న విశ్వాసం అభ్యర్థి వ్యక్తిగత చొరవ కలిగి 8 వార్డులో కాంగ్రెస్ కు విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వర్గాలు చెపుతున్నాయి. అలాగే వార్డు ప్రజల అక్క చెల్లెలకు అన్నదమ్ములకు యువత యువకులకు ఒక్కసారి అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

## సెయింట్ జార్జ్-జమీూజులో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 8 ,(చట్టం బ్యూరో) :** శనివారం రోజున స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు శనివారం ఘనంగా వీడ్కోలు వేడుక (ఖీuతీవషవశ్రీశ్రీ ఖuం) నిర్వహించారు. ఎంతో ఉత్సాహంగా, మరికొంత భావోద్వేగంగా సాగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు మరియు నాటికలు అలరించాయి. తమ సీనియర్లతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ విద్యార్థులు చేసిన ప్రసంగాలు అందరినీ కదిలించాయి. తదుపరి 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు మరియు 10వ తరగతి విద్యార్థులు వారి ఉపాధ్యాయులకు , పాఠశాలకు ప్రత్యేక బహుమతులు మరియు జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గారు మాట్లాడుతూ.. "విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. రాబోయే బోర్డు పరీక్షలు అద్భుతంగా రాసి పాఠశాల కీర్తిని దశదిశలా చాటాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**అఖిలభారత రైతు- కూలీ సంఘం తొర్రూర్ డివిజన్ కార్యవర్గ సభ్యుడు యెడ్ల మల్లయ్య**




**మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు ఫిబ్రవరి 08 చట్టం న్యూస్ :** ఈనెల 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సంఘం కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ ఎడ్ల మల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చిన్న గూడూరు మండల కేంద్రంలో జరిగిన సంఘం తొర్రూర్ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ ఎడ్ల మల్లయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అన్ని వర్గాల శ్రామిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వంఅవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, వ్యవసాయ విధ్వంసకర చట్టాలను అ.భా.రై-కూసంఘం జిల్లా కమిటితీవ్రంగా ఖండిస్తుందనిఅన్నారు. 29కార్మిక చట్టాలను 4కోడ్ లుగా మార్చి, 3రైతువ్యతిరేక చట్టాలను, అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా, బిజెపి ప్రభుత్వం పేరు మార్చి బీ.వీ-జి -రాం పథకాన్ని కొనసాగించటం, తద్వారా ఈ పథకాన్ని మొత్తంగా రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. తద్వారా గ్రామీణ భారతంలో అర్థాకలి, ఆకలి చావులు సంభవిస్తాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా తీసి తీవ్రమైన సంక్షోభం నెలకొని దేశంలో అస్థిర పరిస్థితులు నెలకొనుతాయన్నారు పూర్తిగా ఆహార భద్రత లేకుండా పో తుందన్నారు. ఇటీవల అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకోవడం వలన అమెరికా నుండి భారత పాడి పరిశ్రమ ఉత్పత్తుల దిగుమతులు, అమెరికన్ మొక్కజొన్న దిగుమతుల వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతూ భారత వ్యవసాయ రంగం కుదేలవుతుందన్నారు. తద్వారా భారత ప్రభుత్వం, మోడీ, అమెరికన్ ట్రంపు పాదాల ముందు మోకరిల్లి, ట్రంపు బెదిరింపులు, ఆదేశాల మేరకు వెనిజులా నుండి చమురు దిగుమతికి అంగీకరిస్తూ భారత ప్రజలను తీవ్రంగా మోసం చేస్తూ వచించిందన్నారు. కేంద్రంలోని హిందుత్వ, మనువాద బిజెపి నాయకత్వంలోని యన్ డిఎ ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దేశంలోనే అత్యంత విలువైన న 42 రకాల ఖనిజ సంపదను, విలువైన అటవీ సంపదను, సహజ వనరులను అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్ పేర నేటికీ నరమేధం కొనసాగిస్తుందన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతూ... హక్కుల కోసం ఎదురు తిరిగి అడిగిన వారిని నిర్బంధాలపాలు చేస్తూ, తీవ్రంగా హింసిస్తూ జైలు పాలు చేస్తుందన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ బీజేపీ చేసే కుట్రలను దేశావ్యాప్త సమ్మెతో ఎదుర్కొందామన్నారు.


ముఖ్యంగా అసంఘటిత కార్మికుల తోపాటు గ్రామీణ పేదలు జీవనోపాధి కోల్పోయే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.

కార్మిక, రైతు హక్కుల కోసం ఫిబ్రవరి 12నాడు దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగరబోయిన వెంకన్న, మధు, చిత్తారి అనిల్, కే నర్సయ్య, చిత్తారి సందీప్, వెంకటయ్య, రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

- సింహం గుర్తు కు ఓటు వేయండి
- అంబటి జోజి రెడ్డి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్






**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 8 ,( చట్టం బ్యూరో ) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి హాజరై ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగర పాలక సంస్థలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన మహోన్నతమైన పార్టీ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరపాలక సంస్థపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని తమ అభ్యర్థులు గెలిస్తే అడుగడుగునా ప్రభుత్వాలు నిలదీస్తామని ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థలు సాంప్రదాయక పార్టీలకు స్వస్తి పలికి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి మద్దతు పలకాలని పేర్కొన్నారు. అవినీతి లేని రాజకీయాలకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, కరీంనగర్ నగర అధ్యక్షులు సత్య రావు, ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, నాయకులు వంశీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్, సిపిఐ కలిసి పని చేద్దాం...

**మామిడాల యశస్విని రెడ్డి ,పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు..**

**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఫిబ్రవరి 8 (చట్టం న్యూస్) :** తొర్రూరు పట్టణం దినదిన అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో మౌలిక వసతుల ఏర్పాటులో తీవ్రంగా వెనుకబడి ఉన్నదని స్థానిక ఎమ్మెల్యే యశస్వి రెడ్డి గారు అన్నారు. యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా మరియు మంత్రిగా పనిచేసిన గాని తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం ఏమాత్రం పాటుపడలేదని రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిన తర్వాత రావలసిన ప్రభుత్వ కార్యాలయాలు రాకపోగా ఇక్కడ నుంచి నీటిపారుదల శాఖ ఆఫీసు ఆర్ అండ్ బి డి ఆఫీసు తదితర ఆఫీసులు తరలి వెళ్లాయని అన్నారు. తొర్రూరు పట్టణాన్ని జిల్లా మంత్రి అయిన గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు రెవెన్యూ శాఖ మంత్రి తొరూరు పట్టణాన్ని దత్తత తీసుకోవడం వల్ల పట్టణ అభివృద్ధి సత్వరంగా అభివృద్ధి చెందుతుందని చెబుతూ ఈ పట్టణ అభివృద్ధికి స్థానిక సిపిఐ పార్టీ సీనులు కూడా కలిసి రావడం అభినందనీయమని అన్నారు గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళని అర్హులైన పేదవాళ్ళకి ఎన్నికల కోడ్ పోయిన తర్వాత వెంటనే పంచుతామని అదేవిధంగా విశ్రాంతర ఉద్యోగస్తులకు ఇబ్బంది లేకుండా ఏ టి ఓ ఆఫీసును ఏర్పాటు చేస్తామని అలాగే ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర సమస్యగా ఉన్నటువంటి ఫైర్ స్టేషన్ ని కూడా ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాకుండా ఈ తొర్రూరు పట్టణ ప్రాంత ప్రజలు మరియు మండల ప్రజలు మరియు పక్క మండలాల ప్రజలకు అణువుగా తోరూరులో సబరిస్తారు ఆఫీసు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అంతేకాకుండా నిత్యం శ్రమ చేస్తూ పని చేస్తున్న హమాలీ సోదరులకు విశ్రాంతి భవనాన్ని కచ్చితంగా నిర్మించి వాళ్ళకి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అట్లాగే ఇందిరమ్మ ఇళ్ళను కూడా ఈ ఏప్రిల్ నుంచి అర్హులైన వాళ్ళకి ఇస్తామని తోరూరు పట్టణానికి అదనంగా 15 ఇల్లు మంజూరికి ఆ శాఖ మాత్యులు అయినటువంటి శ్రీనివాస్ రెడ్డి గారు హామీ ఇచ్చారని దాని ద్వారా నిరుపేదల కల సహకారం




అవుతుందని చెప్పారు. ఇంకా ఈ ప్రాంతంలో ఏ సమస్యలు ఉన్న సిపిఐ పార్టీ కార్యకర్తలకు ఇబ్బంది కలకుండా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు ఐదు ఆరు వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తోనం శ్రవణ్ చాపల బాబు రెడ్డి పెదగాని సోమయ్య గారెలు కూడా పాల్గొన్నారు సిపిఐ పార్టీ రాష్ట్ర నేత తమ్మెర విశ్వేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి తోరూరు మండల కార్యదర్శి బందు మహేందర్ తోరూర్ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్ పేరబోయిన కిరణం మరియు పట్టణ కార్యదర్శి ముదరబోయిన వెంకన్న, బండ కార్మిక సంఘ నాయకులు మంగళంపల్లి మల్లయ్య అదేవిధంగా రోడ్డు మీద అమాలిన నాయకులు వీరన్న సివిల్ సప్లై నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్ 5 పరిధిలో అక్రమ అంతస్తు నిర్మాణం - బిల్డర్ బరి తెగింపు?

**ప్లానింగ్ సెక్రెటరీ, టీపీఓ ఏ సి పి వరకు లక్షల్లో ముడుపులందన్నట్లు సమాచారం**



విశాఖపట్నం......జోన్ 5 రామాలయం వీధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఆఫీసులకే పరిమితమైన టౌన్ ప్లానింగ్ సిబ్బంది టిడిఆర్ లేకుండా అదనపు అంతస్తులు వేస్తుంటే అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విశేషం, దీని వలన జీవీఎం సీకి రావలిసిన ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పైస్థాయి అధికారులు స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. వివరాల్లోకి వెళితే 42వ వార్డు రైల్వే న్యూ కాలనీ రామాలయం వీధిలో జరుగుతున్నటువంటి నిర్మాణానికి తీసుకున్న ప్లాన్ ఒకటి కానీ నిర్మాణం చేస్తున్నది, ఇంకొకటి ప్లాన్ తీసుకోని భవనం నిర్మించాల్సి ఉండగా బిల్డర్ ప్లాన్ కు విరుద్ధంగా మరొక అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ అదనపు అంతస్తుకి లక్షల్లో డబ్బులు చేతులు మారాయని అందుకే టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ అంతస్తు నిర్మా ణం జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ విభాగం, జీవీఎంసీ జోనల్ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం అనేక అనుమానా లకు తావిస్తుంది. "అధికారులకు అసలు ఈ విషయం తెలుసా? లేక తెలిసి తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారా?" అనే ప్రశ్నలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే జీవీఎంసీ కమిషనర్ ఇలాంటి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, మధ్య లోనే నిర్మాణాలను నిలిపివేసి కూల్చివేసిన ఘటనలు సామాన్య ప్రజలు చిన్న ఇల్లు కట్టుకుంటే ఎన్నో నిబంధనలు పెట్టె టౌన్ ప్లానింగ్ అధికారులు. ఈ భారీ అక్రమ నిర్మాణం వైపు చూడకపోవడం విశేషం. నిబంధనలకు విరుద్ధంగా ఇటువంటి అక్రమ నిర్మాణాలు జరగడం వల్ల ప్రభుత్వానికి రావా ల్సిన ఫీజులు, పన్నులు భారీగా నష్టపోతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నరు. రోడ్లు, కాలువలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు లేకుండా ఇష్టానుసారంగా కట్టడాలు చేపడితే, దాని భారం చివరికి ప్రజల మీదే పడుతుందని వారు హెచ్చరి స్తున్నారు. నిబంధనలు పాటించకుండా నిర్మించిన భవనాల్లో, నిర్మాణ సమయంలో కానీ నిర్మాణం పూర్తయిన తర్వాత కానీ ప్రకృతి విపత్తులు సంభవిస్తే భారీ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. అప్పుడు బాధ్యత ఎవరిది అనే ప్రశ్నకు సమాధానం చెప్పేవారు ఉంటారా అని నిలదీస్తున్నారు. ఇకనైనా జీవీఎంసీ ప్రధాన కమిషనర్ వెంటనే స్పందించి ఈ అక్రమంగా కట్టిన ఈ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి చర్యలు తీసుకుంటారా? లేదా అక్రమ నిర్మాణాలకు అధికారులే అండగా ఉంటారన్న ప్రజల అనుమానాలకు ఇలాంటివి మరో నిదర్శనాలుగా మిగిలిపోతాయా అన్నది వేచి చూడాల్సిందే..

# కేసముద్రం మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి సత్తా చాటాలి.

- ప్రభుత్వం మనది..అధికారం మనది.అభివృద్ధి చేసేది కూడా మనమే.
- ఎమ్మెల్యే భుక్య మురళి నాయక్ .

**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం చట్టం న్యూస్ :** 13 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ అల్లం రమ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మొదలైన ప్రచారశీ లోభాగంగా నేడు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పొట్టి శ్రీరాములు సెంటర్ నందు కార్నర్ మీటింగ్ లో గెలుపే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి కాంగ్రెస్, సిపిఎం పార్టీ బలపరిచిన 13వ వార్డు అభ్యర్థి డాక్టర్ అల్లం రమ1వ వార్డు అభ్యర్థి బండి సుజాత 12 వార్డు అభ్యర్థి తరాల వీరేష్ 11వ వార్డు అభ్యర్థి బట్టు శ్రీనివాస్ . అమీనాపురంలోని అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి 5వ వార్డు అభ్యర్థి మరియు 6వ వార్డు అభ్యర్థి అయిన ఆరుద్రపు కుమారస్వామిల చేతి గుర్తు మీద అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భుక్య ఉమా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ప్రజలను కోరారు. ఆరవ వార్డులో ఇన్చార్జిగా మూల భూలోక రెడ్డి. మాజీ ఎంపిటిసి పాయిరాల



ప్రభాకర్ మండల ఉపాధ్యక్షులు కల్లెం శ్రీనివాస్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ సామల సుధాకర్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం కొనసాగింది ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజవర్గం కొడంగల్ కు దీటుగా కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకుపోతుందని అని అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీని మెరుగైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాము అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషితో కేసముద్రం మున్సిపాలిటీకి వచ్చిన 50 పడకల ఆసుపత్రి,పాలిటెక్నిక్ కళాశాల, డబల్ రోడ్లు,డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్,షాదిఖానా,సబ్ స్టేషన్లు,బస్టాండ్ పునర్నిర్మాణం, అంబేద్కర్ భవనం, బంజారా భవన్,అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి.హస్తం గుర్తుపై ఓటు వేసి మున్సిపాలిటీ అభివృద్ధిలో అభివృధి చేసే సత్తా ప్రజా ప్రభుత్వానికి ఉందనీ . ప్రజలు ఆలోచించాలని. ప్రభుత్వం మనది..అధికారం మనది.. అభివృద్ధి చేసేది కూడా మనమే. కాబట్టి ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినీధులు, యువజన కాంగ్రెస్, భారీ ఎత్తున పాల్గొన్నారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999